క్లుప్తంగా

నేటి నుంచి ఆరాధన ఉత్సవాలు

అయిజ : మండలంలోని ఉత్తనూరు గ్రామంలో గోపాలదాసుల ఆరాధన ఉత్సవాలు ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్లు గోపాలదాసుల మూల సంస్థాన ట్రస్ట్ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. గణేష్ అంశలు అయిన గోపాలదాసుల ఆరాధన ఉత్సవాలు ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తారని, ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని పేర్కొన్నారు.

కార్యదర్శుల సంఘం ఏర్పాటు



గట్టు : మండల పంచాయతీ కార్యదర్శుల సంఘాన్ని సోమవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాయలంలో ప్రత్యేకంగా సమావేశమై పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఖజనీర్, కోశాధికారి ప్రదీప్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా ఎండీ అజీజ్ అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, కోశాధికారిగా మారెప్ప, ఉపాధ్యక్షులుగా మానసను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమి పూజ



ఉండవెల్లి: మండలంలోని మారమునగాల–2 గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్, నర్సన్ గౌడు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు భవన నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, రమణ, నరేంద్ర నాయుడు, బీసన్న, చాంద్ బాషా, రవి, శంకర్, రాజు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

వేణిసోంపురంలో గ్రామస్తుల నిరసన

అయిజ: కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన రేషన్ కార్డుల జాబితాలో అనర్హుల పేర్లు ఎక్కువగా ఉన్నాయని, నిజమైన అర్హులవి మాత్రం రాలేదని గ్రామస్తులు సోమవారం నిరసన తెలిపారు. వేణిసోంపురం గ్రామానికి 200 రేషన్ కార్డులు అవసరం ఉంటే కేవలం 10 కార్డులు మాత్రమే వచ్చాయని గ్రామస్తులు మండిపడ్డారు. బీజేపీ మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ నిరసన కారులకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలపై ఆరా

ధరూరు : పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై మండల విద్యాధికారి రవీంద్ర బాబు ఆరా తీశారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు శ్రీలక్ష్మి కాన్సెప్ట్ స్కూళ్లను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల అపార్ కార్డుల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ బతుకన్న తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి బీజేపీ అధ్యక్షుడిగా రామకృష్ణ

శాంతినగర్ : వడ్డేపల్లి మున్సిపాలిటి బీజేపీ అధ్యక్షుడిగా రామకృష్ణను నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశంలో నూతన అధ్యక్షుడిని బీజేపీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బలిగెర శివా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కేకె రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు హరి, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇటీవల కొత్తగా ఎన్నికైన ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విరసం సభలు విజయవంతం చేయాలి

గద్వాల: ఫిబ్రవరి 8, 9 తేదీల్లో కర్నూల్‌లో నిర్వహించనున్న విరసం రాష్ట్ర స్థాయి సభలు, సాహిత్య పాఠశాలలను విజయవంతం చేయాలని విరసం నాయకులు కోరారు. ఈ మేరకు పట్టణంలో సోమవారం కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రభాకర్, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, అబ్దుల్ బాబు, వినోద్, సుభాన్, పల్లయ్య ఎక్బాల్‌పాషా, రంగన్న, ఆశన్న హనుమంతు రేవతి పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

అలంపూర్ రూరల్ : పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో ఎంపీడీఓ పద్మావతి అధికారులతో సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాల్లో 21 మంగళవారం నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పద్మవతి తెలియజేశారు. 21న గొందిమల్ల, ఊట్కూర్, శింగవరం–2, 22న బుక్కాపూర్, భీమవరం, జిల్లెలపాడ్,శింగవరం, 23న కోనేర్, భైరంపల్లి, సుల్తాన్‌పూర్, 24న ర్యాలంపాడ్, లింగన్‌వాయి, క్యాతూర్ కాశీపూర్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, వ్యవసాయధికారి నాగర్జున్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్‌లు పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మల ఇళ్ల దరఖాస్తుల పరిశీలించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.



మల్దకల్‌లో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి



అలంపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీఓ పద్మావతి

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

మల్దకల్ : అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ సమావేశపు హాల్‌లో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామసభలకు అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు. 21న సద్దలోనిపల్లి, పాల్వాయి, బిజ్వారం, చర్లగార్లపాడు, కుర్తిరావులచెర్వు, మద్దెలబండ, నేతువానిపల్లి, 22న పావనంపల్లి, తాటికుంట, నేతువానిపల్లి, అమరవాయి, దాసరపల్లి, మల్లెందొడ్డి, నాగర్‌దొడ్డి, 23న పెద్దొడ్డి, మద్దెలబండ పెద్దతాండా, పెద్దపల్లి, మంగంపేట, మేకలసోంపల్లి, ఎల్కూరు, విఠలాపురం, మల్దకల్, శేషంపల్లి, ఉలిగేపల్లి, అడవిరావుచెర్వు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

గ్రామ సభల్లో లబ్ధిదారుల గుర్తింపు..

గట్టు : గ్రామ సభల్లో అర్హులైన లబ్ధిదారుల గుర్తించాలని ఇన్‌చార్జి తహసీల్దార్ వీరభద్రప్ప అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ, ఉపాధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, వ్యవసాయ అధికారి హనుమంతురెడ్డి, ఏపీఓ స్వామి, వివిధ గ్రామాలకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

17 గ్రామ పంచాయతీల్లో..

మానవపాడు: మండలంలోని 17 గ్రామపంచాయతీలలో మంగళవారం నుంచి గ్రామసభలు ఉంటాయని ఎంపీడీఓ భాస్కర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

కేటీదొడ్డిలో..

కేటీదొడ్డి: రైతు భరోసా, ఇందిరమ్మ, ఇళ్ల, రేషన్‌కార్డుల పంపిణీ సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలు 21, 22, 23, 24వ తేదిల్లో ఆయా గ్రామాల పంచాయతీల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్, షాహెదాబేగం, ఎంపీడీఓ కృష్ణ మోహన్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేసి పలు శాఖల అధికారులతో ప్రణాళికలు సిద్ధం చేశారు. మంగళవారం నందిన్నె, మైలగడ్డ, పాతపాలెం, సోంపురం, చింతలకుంట, ఇర్కిచేడు, బుధవారం కేటీదొడ్డి, ఉమిత్యాలతాండ, కుచినెర్ల, తూర్పుతాండ, గంగన్‌పల్లి, పూజారితాండ, గురువారం రంగాపురం, గువ్వలదిన్నె, పాగుంట, మల్లాపురం, ఈర్లబండ గ్రామాల్లో శుక్రవారం సుల్తాన్‌పురం, వెంకటాపురం, ఉమిత్యాల, మల్లాపురంతాండ, ఎర్సందొడ్డి, కొండాపురం, గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

ఇటిక్యాల : మండల కేంద్రం, చాగాపురం, పెద్దదిన్నె, సాతర్ల గ్రామాల్లో మంగళవారం గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అజార్ మొహియుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.

పల్లెల్లో గ్రామ సభలు..

ఎర్రవల్లి : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టబోయే పలు పథకాల లబ్ధిదారుల కోసం మంగళవారం నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అజార్ మొహియుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం కొండేరు, బీచుపల్లి, వేముల, రాజశ్రీ గార్లపాడు, బుధవారం పుటాన్‌దొడ్డి, తిమ్మాపురం, బట్లదిన్నె, గురువారం ఎర్రవల్లి, శేకుపల్లి, ధర్మవరం, జింకలపల్లి, శుక్రవారం కోదండాపురం, సాసనూలు, వల్లూరు, బి.వీరాపురం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల సమక్షంలో గ్రామ సభలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సజావుగా కౌన్సిల్ సమావేశం

అయిజ: మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం సజావుగా సాగింది. మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న అధ్యక్షతన మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఏఈ రాజశేఖర్ ఎజెండాలోని 18 అంశాలు చదవి వినిపించారు. మొత్తం అంశాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. వీధి స్తంభాలకు ఎల్ఈడీ బల్బులు అమర్చుట, స్టేషనరీ, పేపర్ బైండిల్స్ కొనుగోలు, కంప్యూటర్ రిపేర్, వాటర్ ట్యాప్ కనెక్షన్‌లు ఏర్పాటు చేయుట, ప్రొక్లెయినర్, చెత్తను సేకరించే ఆటోలకు మరమ్మతులు, అనౌన్స్‌మెంట మైక్‌లు, బ్యాటరీలు కొనుగోలు, స్టేషనరీ కొనుగోలు, అద్దె గదులకు అద్దె చెల్లించుట మొదలగు అంశాలను ఎజెండాలో రూపొందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో పాలకులు, అధికారులు

విద్యార్థులకు చేయూతనందించాలి



స్కూల్ బ్యాగులు అందజేస్తేన్న ఆర్గనైజర్ సభ్యులు

అయిజ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు, ఆర్థిక సంపన్నులు చేయూతనందించాలని ఎంఈఓ రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో ఫ్యూజన్ ఫైనాన్స్ లిమిటెడ్ సోషల్ యాక్టివిటీ ఆర్గనైజర్ సభ్యులు 210 విద్యార్థినిలకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, కంపాక్స్ బాక్సులు, పెన్సిళ్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యూజన్ ఫైనాన్స్ రీజనల్ మేనేజర్ జ్ఞానేశ్వర్ మాట్లాడారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులను ఎంపిక చేసి, ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా మేనేజర్ అర్జున్, గద్వాల మేనేజర్ నవీన్, అయిజ మేనేజర్ వీరేష్, పాఠశాల హెచ్ఎం తిమ్మప్ప, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.



మెటీరియల్ అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో..

కేటీదొడ్డి : ప్రణాళికా బద్ధంగా చదివి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రత్న సింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నందిన్నె, చింతలకుంట, కేజీబీవీ, పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్లా హనుమంతు హాజరై విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతో కలిసి విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. జిల్లాలోని 10వ తరగతి చదువుతున్న 3 వేల మంది విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతమ్మ, వేమారెడ్డి జ్ఞాపకార్థం సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోనే ఉత్తమ భవిష్యత్

రాజోళి: పిల్లలు చదువుకుంటే సమాజంలో ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని ఆపరేషన్ స్మైల్ టీం సభ్యులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పదో తరగతి డ్రాపౌట్ పిల్లల ఇళ్లను సందర్శించారు. విద్యార్థులను బడికి పంపడం మానేసి పనులకు పంపడం వల్ల వారి భవిష్యత్తు అంధకారంలో పడుతుందన్నారు. పదో తరగతి బాలికకు వివాహం చేయాలనుకుంటున్న విషయం తెలుసుకుని వారికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు టీం సభ్యులు తెలిపారు. డ్రాపౌట్ అయిన 11 మంది విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ కేశవరావ్, సిబ్బంది వీరేష్, మనోహరి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి లక్ష్మీ దేవి, లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారి మొయిన్ బాష, చైల్డ్‌లైన్ అధికారి లక్ష్మి పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆపరేషన్ స్మైల్ టీం సభ్యులు

ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్ట్ సరికాదు

అయిజ: పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్ట్ దారుణమని మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మైలారంలో మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన ప్రొఫెసర్ హరగోపాల్, ఇతర ప్రజాసంఘాల నాయకులను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ సర్కార్ నియంతృత్వ పాలనకు నిదర్శనమని తెలియజేశారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



అయిజ : మండల కేంద్రంలో సోమవారం ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు అదుపుతప్పి మురుగు కాలువలోకి దూసుకెళ్లింది. చిన్నారులను ఎక్కించుకునేందుకు వెళ్తుండగా బాలికల ప్రభుత్వ పాఠశాల సమీపంలో సైడ్ తీసుకునే క్రమంలో టైర్ మురుగు కాలువలోకి వెళ్లింది. అప్రమత్తమైన బస్సు డ్రైవర్ బ్రేక్ వేయడంతో ప్రమాదం తప్పింది. ఎవరికి గాయాలు కాకపోవడంతో చిన్నారులు ఊపిరి పీల్చుకున్నారు.

ముమ్మరంగా వ్యవసాయేతర భూముల సర్వే



మునుగాలలో సర్వే చేస్తున్న అధికారులు

ఇటిక్యాల : మండల పరిధిలోని మునుగాలలో సోమవారం తహసీల్దార్ నరేందర్ రెవెన్యూ, వ్యవసాయ ఆధికారులతో కలిసి సందర్శించి సాగుకు యోగ్యం కాని భూములు పరిశీలించారు. పట్టా పాసు పుస్తకం గల కల్లందొడ్లు, చెరువులు, నాలా కన్వర్షన్, అనధికార లేఅవుట్ భూములను పరిశీలించి నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఓ రవికుమార్, ఏఈఓ ప్రవళ్లిక తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సర్వే చేయాలి..

ఎర్రవల్లి: వ్యవసాయేతర భూముల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఉమ్మడి ఇటిక్యాల మండల తహసీల్దార్లు నరేందర్, నరేష్ అన్నారు. సోమవారం ఇటిక్యాల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో సమావేశమై సర్వేపై చర్చించారు. సర్వేలో ఎలాంటి లోటుపాట్లకు తావునివ్వకుండా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఓ రవికుమార్, డీటీ నందిని, ఆర్ఐలు భీమ్‌సేన్‌రావు, మహేష్, శంశీర్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తిపై చర్య తీసుకోవాలి



అయిజ : మాలమహానాడు జాతీయ నాయకుడు రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగరాజు మాట్లాడారు. ఈనెల 18న మాలమహానాడు జాతీయ నాయకుడు రామ్మూర్తి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విజయకుమార్, ఆంజనేయులు, హనుమంతు, యోసేపు పాల్గొన్నారు.

మోదీ పాలనలో స్థానిక సంస్థల బలోపేతం



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

రాజోళి : ప్రధాని మోదీ పాలనలో స్థానిక సంస్థలు బలోపేతమయ్యాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రం రాజోళిలో జరిగిన నూతన మండల అధ్యక్ష ఎన్నికకు ఆయన హాజరయ్యారు. మండల నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శశికుమార్‌ను సన్మానించారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి, వాటి అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన ప్రధాని మోదీ పాలనలో స్వచ్ఛ గ్రామాలు తయారై, స్వచ్ఛ భారత్ వైపు వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో శివారెడ్డి, కేకే రెడ్డి, సంజీవ రెడ్డి, అంజనేయులు తదిదరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

ధరూరు : బడి ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని భీంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిన్న నర్సింహులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని భీంపురం గ్రామంలో బడి బయటి విద్యార్థులను గుర్తించేందుకు ఇంటింటి తిరిగి ప్రత్యేక సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సీఆర్పీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని విద్యార్థి మృతి

మానవపాడు: ఉరేసుకుని విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని బోరవెల్లి సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మానవపాడు మండలం బోరవెల్లికి చెందిన బోయ రాఘవేంద్ర(20) సోమవారం తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లగా, తమ్ముడు(చరణ్) పాఠశాలకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఉరి వేసుకుని మృతి చెంది ఉండటాన్ని గుర్తించారు. రాఘవేంద్ర హైద్రాబాద్‌లో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. సంఘటనపై కోదండాపురం ఎస్ఐ స్వాతిని వివరణ కోరగా.. ఫిర్యాదు అందలేదని మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇస్తామని కుటుంబ సభ్యులు తెలిపినట్లు పేర్కొన్నారు.

మాజీ ఎంపీకి ఘన నివాళి

ఎర్రవల్లి : మాజీ ఎంపీ మందా జగన్నాథంకు వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు. సోమవారం హైదరాబాద్ కేకే గార్డెన్‌లో నిర్వహించిన మాజీ ఎంపీ మందా దశదినకర్మ కార్యక్రమానికి ఆయా పార్టీలకు చెందిన నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, రాందేవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

అయిజ : పట్టణ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయపడ్డారు. పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస ఆచారి తెలిపిన వివరాలు.. బింగుదొడ్డి గ్రామానికి చెందిన కురువ వీరాంజనేయులు, నాగర్‌దొడ్డి గ్రామానికి చెందిన గొల్ల శ్రీను మోటార్ సైకిల్‌పై బింగుదొడ్డి నుంచి అయిజకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో బిజ్వారం గ్రామానికి చెందిన వడ్డె వీరేష్ మోటార్ సైకిల్‌పై అయిజ నుంచి బిజ్వారానికి వెళ్తుండగా కట్టకింది తిమ్మప్ప స్వామి ఆలయం సమీపంలో రెండు బైకులు ఢీకొన్నాయి. ప్రమాదంలో వీరాంజనేయులు తలకు తీవ్ర గాయాలయ్యాయి. గొల్ల శ్రీనుకు, వడ్డె వీరేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ముగ్గురికి అయిజ పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం కర్నూలుకు తరలించారు.

కార్మికురాలికి గాయాలు..

మక్తల్ : పట్టణంలో మున్సిపల్ కార్మికురాలు శంకరమ్మ చెత్త ఎత్తిపోస్తున్న సమయంలో డీసీఎం ట్రాక్టర్ ఢీకొట్టింది. ప్రమాదంలో శంకరమ్మ (35)కు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు గాయపడిన ఆమెను ప్రభుత్వ అసుపత్రి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలించారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



అమరవాయిలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న జీహెచ్ఎం నరేష్

మల్దకల్ : పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జీహెచ్ఎం నరేష్ విద్యార్థులకు సూచించారు. సోమవారం అమరవాయి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అదే విధంగా మొబైల్, టీవీలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమలత, అక్షితుడు, విష్ణు, రుషిరాజు, రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అపార్ ఐడీని జనరేట్ చేయండి

అయిజ: ప్రతి పాఠశాలలో అపార్ (ఆటోమేటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) జనరేట్ చేయాలని ఎంఈఓ రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు అపార్ విధానంపై ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఉదయ్ కిరణ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాములు మాట్లాడారు. ప్రతి పాఠశాలలో రెండు రోజుల్లోపు అపార్‌ను 50 శాతం పూర్తి చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. డిజిలాకర్ ఇంటిగ్రేషన్ ద్వారా తీసుకున్న కోర్సులు, గ్రేడ్లు, సర్టిఫికేషన్లు, వివిధ విద్యా సంస్థల్లో సాధించిన విజయాలతో సహా ప్రతి విద్యార్థి అకడమిక్ చరిత్ర, వివరణాత్మక, శాశ్వత రికార్డులను నిర్వహించడానికి అపార్ ఐడీ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అపార్ గురించి వివరిస్తున్న కోఆర్డినేటర్ ఉదయ్

మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి



మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కురువ సంఘం నాయకులు

గద్వాలటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రధాన చౌరస్తాల్లో స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని వివిధ సంఘాల నాయకులు కోరారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌ను కలిసి ఆయా సంఘాల నాయకులు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. విగ్రహాల ఏర్పాటుకు నిర్దేశించిన స్థలాల్లో ఏర్పాటు కోరుతూ కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరారు. చైర్మన్ బీఎస్ కేశవ్ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 25న జరిగే కౌన్సిల్ సమావేశంలో ప్రధాన అంశంగా పొందుపర్చి విగ్రహాల ఏర్పాటుకు తీర్మానం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాబిన్‌హుడ్ పండగ సాయన్న ముదిరాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలుగు ముదిరాజ్ సంఘం నాయకులు, సాహితీవేత్త, సంఘ సంస్కర్త శ్రీభక్త కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కురువ సంక్షేమ సంఘం నాయకులు, స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ విజయవంతం చేయాలి

రాజోళి : సంగారెడ్డిలో ఈనెల 25న నిర్వహించనున్న సీపీఎం బహిరంగ సభ విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రం రాజోళిలోని సీపీఎం పార్టీ కార్యాలయం వద్ద బహిరంగ సభ పోస్టర్, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పేదలు, రైతుల పక్షాన పోరాడుతూ.. ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ప్రజల తరఫున పోరాటం చేసి ప్రజలకు ఎన్నో విజయాలను అందించిన ఘనత కేవలం సీపీఎం పార్టీకే దక్కుతుందన్నారు. బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్ష్మన్న, నర్సింహులు, మంజునాథ, ఆనంద్ బాబు, తిక్కన్న, దేవదాసు తదిదరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎర్రవల్లి : మండల కేంద్రానికి చెందిన ఉప్పరి మాసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న అలంపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జోగుల రవి సోమవారం మాసమ్మ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో నాయకులు పరుశరాం, తిరుపతి, రాజు పాల్గొన్నారు.